# అలంకారములు

1. 'అడుగులు తడబడ బుడుతడు నడిచెను' ఏ అలంకారం
ఎ) యమకము బి) వృత్యనుప్రాస సి) లాటానుప్రాస డి) ఛేకానుప్రాస
2. ఒకటిగాని, అంతకన్నా ఎక్కువగా అక్షరాలు అవృతమైతే అది ఏ అలంకారం
ఎ) వృత్యను ప్రాస బి) ఛేకాను ప్రాస సి) లాటానుప్రాస డి) అంత్యాను ప్రాస
3. రెండేసి హల్లుల జంట అర్థభేదములతో అవ్యవధానంగా ప్రయోగిస్తే అది?
ఎ) లాటానుప్రాస బి) యమకము సి) ఛేకాను ప్రాస డి) వృత్యానుప్రాస
4. 'అనాథ నాథ నంద నందన నీకు వందనం' ఇది ఏ అలంకారం
ఎ) వృత్యను ప్రాస బి) లాటానుప్రాస సి) అంత్యాను ప్రాస డి) ఛేకాను ప్రాస
5. ఉపమాన, ఉపమేయములకు సాదృశ్యం చెబితే అది ఏ అలంకారం?
ఎ) ఉపమాలంకారం బి) రూపకాలంకారం సి) శ్లేషాలంకారం డి) ఉత్ప్రేక్షాలంకారం
6. గుణ, జాతి, క్రియాదులను ఉన్నది ఉన్నట్లుగా చెబితే అది?
ఎ) అతిశయోక్తి బి) స్వభావోక్తి సి) సమాసోక్తి డి) అర్థాంతరన్యాస
7. ఉత్ప్రేక్షాలంకారంలో ప్రధానంగా ఉండేది?
ఎ) సాదృశ్యం బి) సమర్థన సి) ఊహ డి) ఆరోపణ
8. బింబప్రతిబింబ భావంగల అలంకారం?
ఎ) దృష్టాంత బి) ఉల్లేఖ సి) ఉపమ డి) వ్యజస్తుతి
9. పాదాంతం ఒకే ప్రాసాక్షరం ఉంటే అది ఏ అలంకారం?
ఎ) వృత్యనుప్రాస బి) లాటానుప్రాస సి) అంతఃప్రాస డి) అంత్యాను ప్రాస
10. 'ఆమె నాపాలిట బాల విజ్ఞాన సర్వస్వం' ఇందలి అలంకారమేది?
ఎ) ఉపమ బి) రూపకము సి) ఉత్ప్రేక్ష డి) అర్థాంతరన్యాస
11. 'ప్రతివారికీ ఒక ప్రతి' ఉచితం ఈ వాక్యంలోని అలంకారం?
ఎ) లాటానుప్రాస బి) ఛేకాను ప్రాస సి) అంత్యాను ప్రాస డి) యమకము
12. "వర్ష ధార వోలె వచ్చు చీకట్లలో మట్టి దివ్వె నిలుచు మాట కల్ల" ఇందులోని ఉపమేయం?
ఎ) వర్షధార బి) మట్టిదివ్వె సి) చీకట్లు డి) మాట
13. ఉపమాన ఉపమేయములకు అభేదం చెప్పుటను ఏ అలంకార మంటారు?
ఎ) అర్థాంతరన్యాస బి) రూపకము సి) ఉపమ డి) ఉత్ప్రేక్ష
14. 'శ్రీనాథువర్ణించు జిహ్వ జిహ్వ' ఈ వాక్యంలోని అలంకారం
ఎ) లాటానుప్రాస బి) యమకము సి) ఛేకాను ప్రాస డి) వృత్యను ప్రాస

SAKSHI

15. ఉపమేయానికి, ఉపమానానికి గల సంబంధాన్ని చేపే పదం

ఎ) ఉపమావాచకం బి) అభేదము సి) సమానధర్మం డి) ఆరోపణ

16. 'రాజు కువలియానందకరుడు' ఇందులోని అలంకారం

ఎ) స్వభావోక్తి బి) ఉల్లేఖము సి) శ్లేష డి) దృష్టాంత

17. పద్యపాదం చివర విడిచిన పదభాగాన్ని అవ్యవధానంగా రెండవ పాదం మొదటగ్రహిస్తే అది

ఎ) అంత్యానుప్రాస బి) అంతఃప్రాస సి) అనుప్రాస డి) ముక్తపదగ్రస్తము

18. పైకి నింద లోపల స్తుతి ఉండే అది ఏ అలంకారం?

ఎ) ప్రతీపం బి) దృష్టాంతం సి) వ్యాజస్తుతి డి) స్వభావోక్తి

19. సామాన్యాన్ని విశేషంతోగాని, విశేషాన్ని సామాన్యంతో గాని సమర్థించి చెబితే అది ఏ అలంకారం?

ఎ) అర్థాంతరన్యాస బి) ఉత్ప్రేక్ష సి) అతిశయోక్తి డి) రూపకం

20. వస్తువు స్థితిని అధికంచేసి చెప్పే అలంకారం

ఎ) స్వభావోక్తి బి) అతిశయోక్తి సి) సమాసోక్తి డి) ఇవన్నీ

21. అర్థ భేదం లేకుండా తాత్పర్య భేదం గల శబ్దాలంకారం?

ఎ) లాటానుప్రాస బి) ఛేకాను ప్రాస సి) అంత్యాను ప్రాస డి) వృత్యనుప్రాస

22. ఓ వ్యక్తిని ఒకే వక్తి అనేక విధాలుగా తలచిన అది ఏ అలంకారం

ఎ) వ్యాజస్తుతి బి) దృష్టాంతం సి) ఉల్లేఖము డి) శ్లేష

23. ఉపమాలంకారంలోని నాలుగు ధర్మాలలో ఏదైనా ఒక ధర్మం లోపిస్తే అది ఏ అలంకారం

ఎ) లుప్తోపమ బి) పూర్ణోపమ సి) ధర్మలోప డి) ఇవన్నీ

24. ఉపమేయంలో ఉపమాన ధర్మాన్ని ఆరోపిస్తే అది ఏ అలంకారం

ఎ) శ్లేష బి) రూపకము సి) అర్థాంతరన్యాస డి) ఉత్ప్రేక్ష

25. 'దిక్కరిణీ బృంద మొక్కటి యీనిన పిల్లలు దివి బ్రసరిల్లెననగ' ఇందలి అలంకారం

ఎ) ఉపమ బి) అర్థాంతరన్యాస సి) రూపకము డి) ఉత్ప్రేక్ష

26. కావ్యానికి శోభ తెచ్చే అలంకారం?

ఎ) సంధి బి) అలంకారం సి) సమాసము డి) ఛందస్సు

27. ఒక పదానికి పెక్కు అర్థాలు వచ్చేటట్లు చెబితే' అది ఏ అలంకారం?

ఎ) శ్లేష బి) దృష్టాంతం సి) ఉపమ డి) ఉత్ప్రేక్ష

28. అర్థభేదంగల పదం అనేక పర్యాయంలు వస్తే అది ఏ అలంకారం

ఎ) యమకము బి) ఛేకాను ప్రాస సి) లాటానుప్రాస డి) అంత్యాను ప్రాస

29. అవధారణా పూర్వపద కర్మధారయమునకు గల మరొక పేరు?

ఎ) ఉపమ బి) ఉత్ప్రేక్ష సి) రూపకము డి) స్వభావోక్తి

30. ‘‘నీ హారవారవారి బెరసి తత్పాద లేపంబు గరగిపోయె, గరిగిపోవుట యెఱుగ డద్ధరణిసురుడు, దైవకృతంబన కిలన సాధ్యంబుగలదె’’ ఇందలి అలంకారం

ఎ) రూపకము  బి) ఉత్ప్రేక్ష  సి) ఉపమ  డి) అర్థాంతరన్యాస

**జవాబులు**

1) బి 2) ఎ 3) సి 4) డి 5) ఎ 6) బి 7) సి 8) ఎ 9) డి 10) బి 11) డి 12) సి 13) బి 14) ఎ 15) ఎ 16) సి 17) డి 18) సి 19) ఎ 20) బి 21) ఎ 22) సి 23) ఎ 24) బి 25) డి 26) బి 27) ఎ 28) ఎ 29) సి 30) డి

SAKSHI